**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.08.10.2018.**

**<u>విదేశాల్లో ఉద్యోగాల పేరిట మోసం చేసిన రెండు కేసులో జైలు శిక్ష మరియు జరిమానా</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెంలు.865/2011 మరియు 854/2011 సెక్షన్ 420 ఐ.పి.సి**కేసులలో నిందితుడైన విజయవాడ తారాపేటకు చెందిన షేక్ షాదాబ్ (36)పై ది.08.10.2018న 8వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందిదుడికి రెండు కేసులలో ఒక సంవత్సరం పాటు జైలు శిక్షతో పాటు రూ.5000/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పై తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కనుమూరి సురేష్‌కుమార్ రాజ్ (31) అనే వ్యక్తి 2010 సంవత్సరంలో విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామనే పత్రికా ప్రకటనను చూసి, విజయవాడ, కళేశ్వరరావు మార్కెట్ కాంప్లెక్స్‌లో పై ముద్దాయి ఆఫీసు నందు ఉద్యోగాలు నిమిత్తం సంప్రదించగా మలేషియాలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి అతని వద్దనుండి రూ.85,000 నగదును తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేయడం జరిగింది.

అదేవిదంగా చెన్నైయికి చెందిన బి.బాలాకుమార్ అను అతనికి పై నిందితుడు సింగ్‌పూర్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానాని రూ.60,000లు తీసుకుని ఎటువంటి ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేయడం జరిగింది.

ఈ క్రమంలో భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ వి.జానకీ రామయ్య గారు కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా విదేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన విజయవాడ తారాపేటకు చెందిన షేక్ షాదాబ్ (36)ను ది.14.12.2011న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ తరపున ఏపిపి శ్రీ యమ్.డి.హమీద్ గారు వాదనలు వినిపించగా, విజయవాడ తారాపేటకు చెందిన షేక్ షాదాబ్ (36)పై నేరం రుజువు కావడంతో 8వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీ పి.తిరుమలరావు గారు, ది.08.10.18న నిందిదుడికి రెండు కేసులలో ఒక సంవత్సరం పాటు జైలు శిక్షతో పాటు రూ.5000/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---